RNI-TELTEL/2017/72695

17 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :224

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఎవరి మేనిఫెస్టో చిత్తు కాగితమో ప్రజలు తేల్చుతారు



- బీఆర్ఎస్ మేనిఫెస్టోను చిత్తు కాగితం అంటూ తీసిపారేసిన రేవంత్
- కాంగ్రెస్ మేనిఫెస్టోను టిష్యూ పేపర్ తో పోల్చిన కవిత
- కర్ణాటకలో ఇచ్చిన హామీలను అమలు చేసే దిక్కులేదు అంటూ వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ ఉన్నతమైన హామీలను ఇస్తుందని కాంగ్రెస్ ఊహించలేకపోయిందన్న కవిత

వివరాలు 2లో..

## కేటీఆర్‌ను సీఎం చేస్తే బీఆర్ఎస్ 30 ముక్కలవుతుంది

హైదరాబాద్(శుభ తెలంగాణ): మంత్రి కేటీఆర్ ను సీఎం చేస్తే బీఆర్ఎస్ 30 ముక్కలవుతుందని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. అంతేకా కుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సీక్రెట్ ఓటింగ్ చేయిస్తే అందరూ సీఎంగా హరీష్ రావునే కోరుకుం టారని చెప్పారు. జగిత్యాల జిల్లా కోరుట్లలో అర్వింద్

వివరాలు 2లో..




## ధరణితో లక్షల ఎకరాలు మాయం.. బీఆర్ఎస్ కారు.. బేకార్




హైదరాబాద్(శుభ తెలంగాణ): ధరణి పోర్టల్ తీసుకు వచ్చి.. తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాల భూములను మాయం చేసిందంటూ.. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్. 2023, అక్టోబర్ 16వ తేదీ కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో జరిగిన బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు.

వివరాలు 2లో..

# భువనగిరి అరాచక ముఠాను బీఆర్ఎస్ ఏరిపారేసింది


### కాంగ్రెస్ అరాచక శక్తులను పెంచి పోషించిందన్న కేసీఆర్

- ప్రజలు ఓటు ఆయుధంతో కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో వేయాలని పిలుపు
- కాంగ్రెస్ ప్రభుత్వం భువనగిరి అరాచక శక్తులను పెంచి పోషించిందని వ్యాఖ్య
- ఉద్వేగంలో వెళ్లి ఓటేయవద్దని ప్రజలను కోరిన కేసీఆర్



వివరాలు 2లో..

### బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల లక్ష్మయ్య



హైదరాబాద్(శుభ తెలంగాణ): మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ లో చేరారు. జనగామలో జరుగుతున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పొన్నాలతో పాటుగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పొన్నాల మాట్లాడుతూ.. 45 ఏళ్లు కాంగ్రెస్‌లో ఉండి అవమానాలకు గురయ్యానని చెప్పారు. కేసీఆర్ సీఎం అయ్యాక 3 నెలలకే రాష్ట్రంలో సకలజనుల సర్వే పేరుతో కులగణన, సమగ్ర సర్వే చేపట్టారని ఈ సందర్బంగా గుర్తుచేశారు. జనగామ నియోజకవర్గంలో కేసీఆర్ 7 రిజర్వాయర్లు నిర్మించారని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకెళ్తుందని, కేసీఆర్ మూడోసారి సీఎం ఖావడం ఖాయమని పొన్నాల చెప్పారు. కాగా పొన్నాల ఇటీవల కాంగ్రెస్ కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

## వచ్చే ఎన్నికల్లో ఎన్డీయేకు 400 సీట్లు ఖాయం

- బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ధీమా
- డీఎంకే ప్రభుత్వంపై కేంద్రమంత్రి మురుగన్ విమర్శలు
- గుజరాత్‌లో అమూల్ మంచి లాభాలతో నడుస్తోందని వెల్లడి

వివరాలు 2లో..



## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాలను కొనసాగిస్తుంది..

హైదరాబాద్(శుభ తెలంగాణ): వచ్చే నెలలో 5 రాష్ట్రాల ఎన్నికలు జరగబోతున్నా యి. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు ఈ అసెంబ్లీ ఎన్నికలు ఇటు బీజేపీకి, అటు కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకంగా మారాయి. దీంతో పార్టీల అగ్రనేతలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఇదిలా ఉంటే సోమ వారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం

వివరాలు 2లో..



## న్యూజిలాండ్ నూతన ప్రధాని క్రిస్టోఫర్ లుక్సోన్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- ఇటీవల న్యూజిలాండ్ పార్లమెంట్ ఎన్నికలు
- అధికార లేబర్ పార్టీకి భంగపాటు
- విజయం సాధించిన నేషనల్ పార్టీ కూటమి
- కలిసి పనిచేద్దామని లుక్సోన్ కు ప్రధాని మోదీ స్నేహ హస్తం



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇటీవల న్యూజిలాండ్ లో జరిగిన ఎన్నికల్లో క్రిస్టోఫర్ లుక్సోన్ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. నేషనల్ పార్టీకి చెందిన లుక్సోన్ పై న్యూజిలాండ్ లో మెజారిటీ ప్రజలు నమ్మకం ఉంచారు. న్యూజిలాండ్ పార్లమెంటులో 121 సీట్లు ఉండగా... నేషనల్ పార్టీ 50, వారి భాగస్వామ్య పక్షం ఏసీటీ పార్టీ 11 స్థానాల్లో గెలుపొందాయి. ఈ ఎన్నికల్లో అధికార లేబర్ పార్టీకి 34 స్థానాలు మాత్రమే లభించాయి. క్రిస్టోఫర్ లుక్సోన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నేషనల్ పార్టీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో, భారత ప్రధాని నరేంద్ర మోదీ

వివరాలు 2లో..

## గాజా గజగజ... ఇజ్రాయెల్ దాడిలో 2,750 మంది మృతి

- 9,700 మందికి పైగా గాయాలైనట్లు వెల్లడించిన ఆరోగ్య శాఖ
- శిథిలాల కింద వెయ్యి మంది వరకు ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడి
- గాజాపై ఇజ్రాయెల్ దాడి ఆపేస్తే బందీలను విడుదల చేస్తామని హమాస్ అల్టిమేటం?

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న పోరు పదో రోజుకు చేరుకుంది. తమపై దాడి చేసిన గాజాపై ఇజ్రాయెల్ సైన్యం భీకర యుద్ధం ప్రకటించింది. దీంతో గాజా నగరం కుప్పకూలుతోంది. ఇజ్రాయెల్ దాడిలో గాజాలో ఇప్పటి వరకు 2,750 మంది ప్రాణాలు కోల్పోయారని, 9,700 మంది గాయాలపాలయ్యారని స్థానిక ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఈ దాడుల నేపథ్యంలో కొంతమందిని కాపాడినట్లు పాలస్తీనా

వివరాలు 2లో..



## నేడు చంద్రబాబు బయటకు వస్తారని ఆశిస్తున్నాం

- చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని కాసాని ఆశాభావం
- తెలంగాణలో పట్టున్న 87 స్థానాల్లో పోటీ చేస్తామన్న టీటీడీపీ అధ్యక్షుడు
- జనసేనతో కలిసి పోటీ చేసే అంశం త్వరలో తెలుతుందని వెల్లడి

వివరాలు 2లో..



శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
17 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# భువనగిరి అరాచక ముఠాను బీఆర్ఎస్ ఏరిపారేసింది

భువనగిరిలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక శక్తులను పెంచి పోషించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ధరణిని బంగాళాఖాతం వేస్తామంటోందని, ప్రజలు ఓటు ఆయుధంతో ఆ పార్టీనే బంగాళాఖాతంలో వేయాలన్నారు. ఈ జిల్లాకు భగవంతుడి పేరును కలిపి యాదాద్రి భువనగిరి జిల్లా అని పేరుపెట్టుకున్నామని, లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో తెలంగాణ కాకపోతే భువనగిరి జిల్లానే కాకపోతుండె అన్నారు. పైళ్ల శేఖర్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు. పైళ్ల ఆధ్వర్యంలో తాను స్వయంగా వచ్చి దాదాపు 98 శాతం పూర్తైన బస్వాపూర్ రిజర్వాయర్ అయిన నృసింహసాగర్ దేవుని పేరును పెట్టుకున్నామని, ఇది ప్రారంభమయ్యాక లక్ష ఎకరాలకు నియోజకవర్గమంతా నీళ్లు వస్తాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని బస్వాపూర్ ప్రాజెక్టు దాదాపు పూర్తయిందన్నారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వం భువనగిరి అరాచక శక్తులను పెంచి పోషించిందని, వారు ప్రజలను ఇబ్బందులు పెట్టారన్నారు. అరాచక, కిరాతక మూకలను ఏ విధంగా బీఆర్ఎస్ ఏరిపారేసిందో మీ అందరికీ తెలుసునన్నారు. ఈ రోజు భువనగిరి ప్రజలు బ్రహ్మాండంగా శాంతియుతమైన జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చినప్పుడు ఆగం కావొద్దని, మంచి చెడు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఉద్వేగంలో కొట్టుకొనిపోయి ఓటేస్తే మన జీవితాలను తలకింద చేసే పరిస్థితి ఉంటుందన్నారు. రైతుల భూమి మీద రైతులకే హక్కు ఉండాలని ధరణిని తీసుకు వచ్చామని, ధరణి పోతే మళ్లీ తహసీల్దార్ ఆఫీస్‌లు, కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే భువనగిరిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాలను కొనసాగిస్తుంది..

- మొదటి పేజీ తరువాయి

బుజ్జగింపులు మొదలుపెడుతుం దని ఆరోపించారు. రాజ్‌నంద్‌గావ్ లో జరిగిన ఈ ర్యాలీలో అమిత్ షా ప్రసంగించారు. కాంగ్రెస్ అవినీతి ఫుడ్ చైన్ రెస్టారెంట్ లాగా ఢిల్లీ వరకు విస్తరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అవినీతిపరుల నుంచి ప్రతీ పైసా రికవరీ చస్తామని, తలకిందులుగా వేలాదీస్తామని హెచ్చరించారు. గతంలో మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు వెనుకబడిన రాష్ట్రాలుగా ఉండేవని, రమణ్ సింగ్ అధికారంలో వచ్చిన 15 ఏళ్లలో ఛత్తీస్గఢ్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా అవతరించిందని ఆయన అన్నారు. ఏప్రిల్ నెలలో బెమెతర జిల్లాలోని బీరాన్ పూర్ గ్రామంలో జరిగిన మతహింసను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ సీఎం భూపేష్ బఘేల్‌ని విమర్శించారు. మళ్లీ మతపరమైన అల్లర్లకు కేంద్రంగా మారాలని కోరకుంటున్నారా..? అని ప్రజల్ని ప్రశ్నించారు. వేదికపై ఉన్న ఈశ్వర్ సాహును చూపిస్తూ.. బుజ్జగింపు రాజకీయం కోసం భువనేశ్వర్ సాహూను కొట్టి చంపారని, భువనేశ్వర్ సాహూకు న్యాయం చేయాలని అతని తండ్రికి టికెట్ ఇచ్చామని అమిత్ షా అన్నారు. ఛత్తీస్‌గఢ్ లో కాంగ్రెస్ హయాంలో వివిధ రకాల కుంభకోణాలు జరిగాయని.. రాష్ట్రాన్ని ఢిల్లీ దర్బారుకు ఏటీఎంగా మార్చారని అమిత్ షా ఆరోపించారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో నవంబర్ 7, 17 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది.

# ధరణితో లక్షల ఎకరాలు మాయం.. బీఆర్ఎస్ కారు.. బేకార్

- మొదటి పేజీ తరువాయి

ఈ సభలో బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారాయన. ధరణి వెబ్ సైట్ అవినీతికి మారుపేరుగా మారిందని ఆరోపించారాయన.

అదే మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ స్వామిత్ర పథకం ద్వారా ప్రతి ఒక్కరికి భూమి హక్కులు ఇవ్వటం జరిగిందని.. శాటిలైట్ ఆధారంగా హద్దులు నిర్ణయించి.. వివాదాలు లేకుండా చేసినట్లు వెల్లడించారాయన. మోదీ తీసుకొచ్చిన భూ స్వామిత్రం పథకం ద్వారా భూమి పత్రాలపై బ్యాంకులు అప్పులు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు రాజ్ నాథ్ సింగ్. దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టించి ఇవ్వటం జరిగిందన్నారు.

తెలంగాణలోనూ అభివృద్ధి జరగాలంటే.. పేదలకు మంచి జరగాలంటే మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని పిలుపునిచ్చారాయన.

బీఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చారు.. బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రజలను కోరారు రాజ్ నాథ్ సింగ్ కాంగ్రెస్ హయాంలో పేదలకు రూపాయి ఇస్తే.. 20 పైసలు మాత్రమే వారి దగ్గరకు చేరాయని.. అదే మోదీ హయాంలో.. నేరుగా బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయటం ద్వారా అవినీతి అనేది లేదన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మోదీదే అన్నారు. తెలంగాణలో పార్టీలు కుల, మత, ప్రాంత, వర్గం ఆధారంగా రాజకీయాలు చేస్తున్నాయని.. బీజేపీ అలాంటి ధోరణిలో వెళ్లటం లేదన్నారు.

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు.. బేకారు అవుతుందని.. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు హ్యాండ్ ఇవ్వటం ఖాయమన్నారు. లక్ష్మీదేవి కమలంపై కూర్చుంటుందని.. కమలం గుర్తుకు ఓటేస్తే అంతా శుభమే జరుగుతుందని జోస్యం చెప్పారు రాజ్ నాథ్ సింగ్

# ఎవరి మేనిఫెస్టో చిత్తు కాగితమో ప్రజలు తేల్చుతారు

సీఎం కేసీఆర్ నిన్న బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం తెలిసిందే. అయితే, బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చిత్తు కాగితంతో పోల్చారు. ఒక్కటీ సొంత హామీ లేదని, తమ ఆరు గ్యారెంటీలను కాపీ కొట్టారని ఆరోపించారు. రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను టిష్యూ పేపర్ తో పోల్చారు. బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు ఎంతో ఉన్నతమైనవని, అలాంటి హామీలు ఇస్తామని కాంగ్రెస్ ఊహించలేకపోయిందని అన్నారు. అందుకే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎవరి మేనిఫెస్టో చిత్తు కాగితమో ప్రజలు తేల్చుతారని కవిత స్పష్టం చేశారు. అడ్డగోలు హామీలు ఇచ్చి కర్ణాటకలో అధికారంలోకి వచ్చారని, అక్కడ ఇచ్చిన హామీలకు ఇప్పటివరకు దిక్కులేదని, అమలు చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. గ్యారెంటీ లేని హామీలతో ప్రజలను ప్రలోభాలకు గురిచేయలేరని, గ్యారెంటీ లేని హామీలను చూపిస్తూ ప్రమాణం చేయాలని సవాళ్లు చేయడం హాస్యాస్పదం అని పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా, తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగు తీయించేలా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ఉందని కవిత కితాబిచ్చారు. అన్ని అంశాలను సరి చూసుకుని, సాధ్యాసాధ్యాలపై మదింపు చేసిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు. తమ మేనిఫెస్టోతో విపక్షాలకు దిమ్మదిరిగిపోయిందని అన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసగా వరుసగా 34వ రోజు కూడా దీక్షలు...

### స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్
### వరుసగా 34వ రోజు కొనసాగిన టీడీపీ దీక్షలు
### పార్లమెంటు కేంద్రాల్లో సైకిల్ ర్యాలీలు
### కొల్లు రవీంద్రను అదుపులోకి తీసుకున్న పోలీసులు

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని నిరసిస్తూ, ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ టీడీపీ శ్రేణుల నిరసనలు 34వ రోజు కూడా కొనసాగాయి. బీసీ విభాగం తరపున పార్లమెంట్ కేంద్రాల్లో నారా భువనేశ్వరికి మద్దతుగా సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. మచిలీపట్నంలో సైకిల్ యాత్రను చేపట్టిన మాజీ మంత్రి కొల్లు రవీంద్రను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చంద్రబాబుకు త్వరగా బెయిల్ రావాలని కోరుకుంటూ ప్రొద్దుటూరు ఇంఛార్జ్ డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో స్థానిక శివాలయంలో పూజలు నిర్వహించారు. 108 టెంకాయలు కొట్టారు. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తలపెట్టిన తొమ్మిది రోజుల నవగ్రహ శాంతి హోమంలో భాగంగా నాలుగో రోజు జగ్గంపేట నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు, అశ్విని దంపతులు పీటలపై



కూర్చుని హోమం నిర్వహించారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ మదనపల్లిలో దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఉంగుటూరు నియోజకవర్గంలో రిలే నిరహార దీక్షలు చేపట్టారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కరపత్రాలను పంపిణీ చేశారు. తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో 'బాబుతో నేను' రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వారికి సంఘీభావం తెలియజేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇంఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గం అమడగూరులో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. మంత్రాలయం నియోజకవర్గం ఇంఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబుకు మద్దతుగా పల్నాడు జిల్లా కోటప్పకొండపై టీడీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముమ్మిడివరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు సైకిల్ ర్యాలీ చేపట్టారు.

# వచ్చే ఎన్నికల్లో ఎన్డీయేకు 400 సీట్లు ఖాయం

వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 400 సీట్లు గెలవడం ఖాయమని కేంద్ర సహాయమంత్రి మురుగన్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన తమిళనాడులోని ఈరోడ్‌లో పర్యటించి, చెన్నిమలై మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డీఎంకే పాలనపై విమర్శలు గుప్పించారు.

తమిళనాడు సహకార పాల ఉత్పత్తి ఫెడరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదన్నారు. గుజరాత్‌లో అమూల్ మంచి లాభాలతో పని చేస్తోందని, పాల ఉత్పత్తిదారులూ లబ్ధి పొందుతున్నారన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చాక భారత జాలర్లపై శ్రీలంక నావికాదళం దాడులు జరగలేదన్నారు.

# గాజా గజగజ... ఇజ్రాయెల్ దాడిలో 2,750 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

పౌర రక్షణ బృందం తెలిపింది. శిథిలాల కింద వెయ్యి మందికి వరకు ఉన్నట్లు వెల్లడించింది. శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీయడం ఇబ్బందికరంగా మారిందని, అలాగే ఉంచితే కుళ్లిపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. మొదట్లో ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేసిన హమాస్ దాదాపు 200 మందిని బందీలుగా పట్టుకుంది. ఈ కారణంగానే ఇజ్రాయెల్ గాజాపై భీకర దాడి చేస్తోంది. దీంతో గాజాపై ఇజ్రాయెల్ దాడి ఆపేస్తే బందీలను విడుదల చేస్తామని హమాస్ టెర్రరిస్టులు చెప్పినట్లుగా ఇరాన్ విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే హమాస్ మిలిటెంట్లు దీనిని ధ్రువీకరించలేదు.

# న్యూజిలాండ్ నూతన ప్రధాని క్రిస్టోఫర్ లుక్సోన్ కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఎన్నికల్లో విజయం సాధించిన క్రిస్టోఫర్ లుక్సోన్ ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. భారత్-న్యూజిలాండ్ సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు లుక్సోన్ తో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నట్టు వెల్లడించారు. క్రిస్టోఫర్ లుక్సోన్ గతంలో ఐస్ క్రీమ్ లు, డియోడరెంట్లు అమ్మారు. ఎయిర్ లైన్ ఎగ్జిక్యూటివ్ గానూ పనిచేశారు. న్యూజిలాండ్ లో ప్రజల జీవన వ్యయం విపరీతంగా పెరిగిపోవడం, మూడు దశాబ్దాల గరిష్ఠానికి ద్రవ్యోల్బణం చేరుకోవడం వంటి అంశాలను అజెండాగా చేసుకుని లుక్సోన్ నాయకుడిగా ఎదిగారు. దేశానికి ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేస్తానని, రుణ విముక్త న్యూజిలాండ్ ను ఆవిష్కరిస్తానని ప్రజల్లో నమ్మకం కలిగించారు.

# నేడు చంద్రబాబు బయటకు వస్తారని ఆశిస్తున్నాం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన చంద్రబాబు మంగళవారం బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చెప్పారు. చంద్రబాబు ఆరోగ్యంపై దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొందన్నారు. ఆయన నిర్దోషిగా బయటకు వస్తారని కాసాని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 87 స్థానాల్లో పోటీ చేయనుందని కాసాని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను సిద్ధం చేశామన్నారు. ఈ జాబితాకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆమోదం లభించాక విడుదల చేస్తామన్నారు. తెలంగాణ ఎన్నికల్లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రచారం చేస్తారన్నారు.

తాను రెండు రోజుల క్రితం రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో ములాఖత్‌లో చంద్రబాబును కలిశానని, తెలంగాణ రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు చెప్పారు. ఇక్కడ టీడీపీ చాలా బలంగా ఉందని, అందుకే తాము పోటీ చేస్తున్నామన్నారు. జనసేన పార్టీతో కలిసి ముందుకు సాగాలా? లేదా? అనే త్వరలో నిర్ణయిస్తామన్నారు.

# కేటీఆర్‌ను సీఎం చేస్తే బీఆర్ఎస్ 30 ముక్కలవుతుంది

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. పసుపు, మామిడి పంటలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ చేసేందేమీ లేదన్నారు. నిజామాబాద్ లో పరిశ్రమలు పెడతామని వచ్చే సంస్థల వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని ఆరోపించారు. నిజామాబాద్ పార్లమెంటులో పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలు గెలిపించి తెలంగాణలోని మార్పు తీసుకురావాలని ప్రజలకు అర్వింద్ సూచించారు. ముఖ్యంగా రైతులు బాగా ఆలోచించుకోవాలని చెప్పారు. బీజేపీ గెలిస్తే మూతబడ్డ చక్కెర ఫ్యాక్టరీ తెరిపించడానికి సులువుగా ఉంటుందన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే అవినీతి లేని పరిపాలన ఉంటుందని వెల్లడించారు.

# రియా, నిషా... ఇజ్రాయెల్ సైన్యంలో గుజరాతీ అమ్మాయిలు

ఇన్నాళ్లూ నివురుగప్పిన నిప్పులా ఉన్న పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు హమాస్ ఇజ్రాయెల్ పై ఒక్కసారిగా విరుచుకుపడిన సంగతి తెలిసిందే. వాయు, భూతల, జల మార్గాల్లో ఇజ్రాయెల్ లోకి చొరబడిన హమాస్ మిలిటెంట్లు భీకరదాడులు చేసి వందలాది మందిని పొట్టనబెట్టుకున్నారు. ఇప్పుడా నరహంతక హమాస్ ను సమూలంగా నిర్మూలించాలని ఇజ్రాయెల్ కంకణం కట్టుకుంది. అందుకోసం, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తమ సైనికులను ఇజ్రాయెల్ ఒక్కచోటికి చేర్చుతోంది. దాదాపు 3 లక్షల మంది సైనికులతో గాజాలో అణువణువును ముట్టడించి హమాస్ ముష్కరులను ఏరిపారేయాలన్నది ఇజ్రాయెల్ ప్రణాళిక! ఈ క్రమంలో, హమాస్ పై దాడికి సిద్ధమైన ఇజ్రాయెల్ బలగాల్లో ఇద్దరు భారత సంతతి అమ్మాయిలు కూడా ఉన్నారు. వారి పేరు రియా ములియాసియా, నిషా ములియాసియా. వీరిద్దరి మూలాలు గుజరాత్ లో ఉన్నాయి. ఎన్నో ఏళ్ల కిందట జీవాభాయ్ ములియాసియా, సవ్దాస్ భాయ్ ములియాసియా అనే ఇద్దరు వ్యక్తులు గుజరాత్ నుంచి వలస వచ్చి ఇజ్రాయెల్ లో స్థిరపడ్డారు. గుజరాత్ లోని జునాగఢ్ ప్రాంతంలోని కొఠాడి గ్రామం వారి స్వస్థలం. ఇజ్రాయెల్ వచ్చిన జివాభాయ్, సవ్దాస్ భాయ్ తమ కుటుంబాలతో ఇజ్రాయెల్ లో స్థిరనివాసం ఏర్పరచుకుని కిరాణా దుకాణాలు తెరిచారు. వారు ఇజ్రాయెల్ పౌరసత్వం కూడా పొందారు. ఈ రెండు కుటుంబాలకు చెందిన అమ్మాయిలే రియా, నిషా.

ఇజ్రాయెల్ లో ప్రతి ఒక్కరూ రెండేళ్ల నుంచి మూడేళ్ల పాటు సైనిక సేవలు అందించాల్సిందే. పురుషులు, మహిళలు అని తేడా లేకుండా 18 ఏళ్లకు పైబడిన ప్రతి ఒక్కరూ సైన్యంలో చేరడం ఇజ్రాయెల్ లో తప్పనిసరి. అయితే దివ్యాంగులకు, మానసిక వైకల్యాలతో బాధపడేవారికి, కళాకారులకు, క్రీడాకారులకు ఇందులో మినహాయింపు ఉంటుంది. మినహాయింపు ప్రకారం పురుషులు 8 నెలలు, మహిళలు 2 నెలలు పరిచేస్తే సరిపోతుంది. ఇక, తప్పనిసరి సైనిక విధానంలో భాగంగానే రియా, నిషా తుపాకీలు చేతబట్టారు. ప్రస్తుతం కమాండో శిక్షణలో ఉన్న రియా కూడా హమాస్ పై పోరుకు సై అంటోంది. నిషా కమ్యూనికేషన్ అండ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో సేవలందిస్తోంది. ఓ పదాతి దళానికి ఆమె ఇన్చార్జి కూడా. ఇజ్రాయెల్ కు ఉగ్రవాదుల పీడ విరగడ చేయడానికి తమ వంతు పోరాడతామని రియా, నిషా దృఢసంకల్పంతో చెబుతున్నారు.

# బారాస మ్యానిఫెస్టో ప్రజా మ్యానిఫెస్టో..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన బారాస మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగిందని ఎల్బినగర్ ఎమ్మెల్యే, బారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పూర్తిగా భ్రష్టు పట్టింది అని, నాడు ఢిల్లీకి గులాములగా చెలామణీ అయితే నేడు బెంగళూరు నేతలకు బానిసలుగా మారారని విమర్శించారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ అమ్ముకుంటు రేటెంత రెడ్డి గా మారాడని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా అని తెలిపారు. బారాస పార్టీ తిరస్కరించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరుగుతుంది అని తెలిపారు. టిక్కెట్లు అమ్ముకొని బిఫామ్ ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా అడుగు వేస్తుంది భారతీయ రాష్ట్ర సమితి. మరోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా అ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు తెలంగాణ ప్రజల సంక్షేమంగా బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇవ్వని హామీలను సైతం అమలు చేసిన ఘనత తమదేనన్నారు. ఇతర రాష్ట్రాలు,ఇతర పార్టీల ఎన్నికల హామీలు, వాటి అమలు తీరుతెన్నులను అధ్యయనం చేసి అన్నివర్గాలను ఆకర్షించేలా హామీలు రూపొందించినట్లు తెలిపారు. 2014లో మేనిఫెస్టోను ముందుగానే విడుదల చేసిన గులాబీ పార్టీ. 2018లో మాత్రం ఎన్నికలకు మూడురోజుల ముందే విడుదల చేసింది. ఈసారి మాత్రం అసెంబ్లీ ఎన్నికలకు 45 రోజుల ముందే మేనిఫెస్టోను ప్రకటించారు. ఇప్పటివరకు ఇస్తున్న ఆసర పెన్షన్ రూ.5 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. అంతేకాదు ప్రతి ఏడాది రూ.500 పెంచుతూ ఐదేళ్ల వరకు రూ.5 వేలు చేస్తామన్నారు. దివ్యాంగుల్లో వెలుగులు నింపేందుకు మరింత చేయూతనివ్వాలని బీఆర్ఎస్ సర్కార్ నిర్ణయించిందన్నారు. దివ్యాంగులకు పింఛను రూ.6 వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దివ్యాంగుల పింఛను తొలి ఏడాది రూ.5వేలకు పెంచుతామన్నారు. ప్రతి ఏటా రూ.300ల చొప్పున పెంచుతామన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రైతు బీమా తరహాలో కేసీఆర్ బీమా అమలుచేస్తామన్నారు. ఇందుకు కోసం 'కేసీఆర్ బీమా – ఇంటింటికీ ధీమా' పథకం తీసుకువస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 93లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రూ.5 లక్షల బీమాను ఎల్ఐసీ సంస్థ ద్వారా చెల్లిస్తామని తెలిపారు. మహిళల కోసం సరికొత్త పథకాన్ని ప్రకటించారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెల రూ.3 వేలు చొప్పున భృతి చెల్లిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్నబియ్యం పథకం అమలు చేస్తామన్నారు. 'తెలంగాణ అన్నపూర్ణ' పథకం ద్వారా సన్న బియ్యం అందజేస్తామన్నారు. బీఆర్ఎస్ అధినేత రైతు బంధు మొత్తాన్ని రూ.16వేలకు దశల వారీగా పెంచుతామన్నారు. తొలి ఏడాది రూ.12 వేల వరకు పెంచనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత దశలవారీగా పెంపు ఉంటుందని హామీ ఇచ్చారు. పవర్ పాలసీ, అగ్రికల్చర్ పాలసీ తదితర పాలసీలన్నింటినీ యథాతథంగా కొనసాగిస్తామన్నారు. అవసరమైన ఉద్దీపనలు ఏయే రంగాల్లో అవసరమో వాటిని కూడా చేసుకుంటూ ముందుకు సాగుతాము. పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల నుంచి పేదలకు ఉపశమనం కల్పించేందుకు అర్హులైన పేద కుటుంబాలకు 400 రూపాయలకే సిలిండర్ అందిస్తామని మరో హామీ ఇచ్చారు. అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టులకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల తరహాలో కేసీఆర్ ఆరోగ్య రక్ష పేరుతో రూ.15లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తింపజేస్తామన్నారు. తెలంగాణలో పటిష్ఠంగా అమలవుతున్న రెసిడెన్షియల్ స్కూల్ వ్యవస్థలోకి అగ్రవర్ణ పేదలకు కూడా అవకాశం కల్పిస్తామని కేసీఆర్ ప్రకటించారు. అగ్రవర్గ పేదల కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున 119 ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఉద్యోగులు డిమాండ్ చేస్తున్న పాత పెన్షన్ విధానం అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఆ నివేదిక ఆధారంగా ఉద్యోగుల పెన్షన్‌పై నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ హామీ ఇచ్చారు. అసైన్డ్ భూములపై ఉన్న ఆంక్షలు తొలగిస్తామని కేసీఆర్ భరోసా ఇచ్చారు. అలాగే మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్ మొత్తాన్ని పెంచుతామని ప్రకటించారు. అనాథ పిల్లల కోసం కూడా ప్రత్యేక విధానాన్ని తీసుకొస్తామని తెలిపారు. గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం నిరంతంగా కొనసాగుతుందన్నారు. గిరిజనుల కోసం ప్రకటించని హామీలను భారాస ప్రభుత్వం అమలు చేసింది. భవిష్యత్తులో గిరిజనులకు మరిన్ని పథకాలు తెస్తాం. భవిష్యత్‌లోనూ గిరిజనులకు మరిన్ని పథకాలు ప్రకటిస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎన్నికవుందని బలంగా విశ్వసిస్తున్నాం. మేం ఇచ్చే హామీలను మళ్లీ అధికారంలోకి వచ్చిన ఆరు, ఏడు నెలల్లో అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, సీనియర్ నాయకులు గజ్జల మధుసూధనరెడ్డి, బిచేనేపల్లి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సాగర్ రెడ్డి, పద్మ శ్రీనివాస్ నాయక్, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, భవాని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుండి బీజేపీ లోకి భారీ చేరికలు...

- తొమ్మిదేళ్లలో కేపీ వివేకానంద ప్రజలకు చేసిందేమి లేదు...
- సాయిబాబా నగర్, ప్రియాంక నగర్ బస్తీ వాసులు....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంబీ సుభాష్ నగర్ డివిజన్ పరిధి, సాయిబాబా నగర్, ప్రియాంక నగర్ బస్తీల లో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన సుమారు 600 మంది మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రియాంక నగర్ లో టైగర్ రాము, సుగుణమ్మ గార్ల ఆధ్వర్యంలో, సాయిబాబా నగర్ లో మామిడిగి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతు తెలుపుతూ బీజేపీ లో చేరారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తో విసుగు చెంది.. వచ్చే ఎన్నికల్లో శ్రీశైలం గౌడ్ ని గెలిపించుకోవడానికి బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని, బస్తీలలో మౌలిక సౌకర్యాలతో పాటు, అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు ఇప్పించే బాధ్యత తనదని అన్నారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగేందేమి లేదన్నారు. సాయిబాబా నగర్ నుండి శాంతయ్య, స్వామి, రాజిరెడ్డి, భాస్కర్, గొంగా శ్రీనివాస్, సత్తయ్య, అశోక్, సిద్దిరాములు, వేణు గోపాల్, టింకు, శివ, విజయ లక్ష్మి, సరోజినీ, రేవతి, శ్రీదేవి, %డ% ప్రియాంక నగర్ నుండి వినాయక్ రావ్, కిట్టు, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావ్, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బుచ్చి రెడ్డి, కంది శ్రీరాములు, గరిగే శేఖర్, కుమ్మరి శంకర్, దేవర రమేష్, విజేందర్ రెడ్డి, విగ్నేష్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.185
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో భారీగా నగదు సీజ్

# మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో రూ.4.92 కోట్ల పైచిలుకు నగదు సీజ్

- బంగారం, డైమండ్, ఆభరణాలు రూ.3 కోట్ల పైచిలుకు సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాశుభ తెలంగాణ :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నగదు, మద్యం తరలింపుపై నిరంతరం పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా నిఘా కొనసాగుతుందని..ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని మేడ్చల్ %-- % మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ఎన్నికల విధి నిర్వహణలో పోలీసులు, ఎన్నికల అధికారులు నిరంతరం పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ పలు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల తనిఖీల్లో భాగంగా రూ. 4,92,85,390 నగదు, రూ.3,04,66, 728 విలువైన బంగారు, డైమండ్ ఇతర ఆభరణాలతో పాటు ఎక్సైజ్ శాఖ వారు 7,049 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 179 కేసు నమోదు చేసి 136 మందిని అరెస్టు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకువెలితే సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, లేని పక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలించరాదని, ఈ విషయంలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

# దామర్ల అశోక్ ఆధ్వర్యంలో బిజెపిపార్టీలో భారీగా చేరికలు



**(రంగారెడ్డి జిలా శుభ తెలంగాణ :** మాడుగుల మండలం గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన యువకులు టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నుంచి భారీ సంఖ్యలో దామర్ల అశోక్ గారు ఆధ్వర్యంలో ఆచారి గారి సమక్షంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది. టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేస్తున్న మోసాల గురించి కల్వకుర్తిలో అటు కాంగ్రెస్ అభ్యర్థి గెలిచిన టిఆర్ఎస్ అభ్యర్థి గెలిచిన చివరకు మళ్లీ టిఆర్ఎస్కే లాభం చేకూర్చే విధంగా ఈ రెండు పార్టీలు ప్రజలను మభ్యపెడుతున్నాయని గమనించి బిజెపి పార్టీలో చేరడం జరిగింది .పార్టీలో చేరిన వారు అందుగుల మల్లేష్. పోడేండ్ల మల్లేష్. పోతురాజు మల్లేశ్,పోతురాజు సైదులు, మర్ల ప్రశాంత్, మర్లా రాజేష్, వస్తపురి జంగయ్య. అంధుగుల శ్రీను, వేపురి జంగయ్య, కామెర్ల రాములు, పేదవుర గణేష్, పోతురాజు అర్జున్, పోలే మల్లేశ్, పోలే రాహుల్, జనేగల సాయికుమార్, బాజరి వెంకటయ్య, పొడెండ్ల సాయి,

# వనస్థలిపురంలో అగ్ని ప్రమాదం..

సుమారు 15 లక్షల విలువ గల సామాగ్రి అగ్నికి ఆహుతి..



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం గణేష్ టెంపుల్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున గణేష్ టెంపుల్ సమీపంలో ఉన్న ఓ బ్యాగుల దుకాణంలో ఒక్కసారిగా మంటలు రావడంతో క్రమంగా షాప్ మొత్తానికి మంటలు విస్తరించి అగ్ని జ్వాలలు ఎగిసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. వనస్థలిపురం ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి కి సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వెంటనే రెండు ఫైరింజన్లతో ఘటన స్థలానికి చేరుకొని మంటలను అరిపేసిన ఫైర్ సిబ్బంది. ఉదయం వేళ ప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి తెలిపారు. షాపులో సుమారు 15 లక్షల విలువ గల సామాగ్రి ఉందని యజమాని తెలిపాడు.



**శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ నల్లపోచమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి.

# సంక్షేమ మేనిఫెస్టోతో మళ్లీ అధికారంలోకి వస్తాం: ముఖ్యమంత్రి కేసీఆర్





**మళ్లీ శేఖర్ రెడ్డినే భువనగిరి ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం**
**భువనగిరి ప్రజా ఆశీర్వాద సభలో తెలిపిన కేసీఆర్**
**మా ప్రభుత్వంలో రైతులు అందరూ బాగుపడ్డారు**
**భారీగా హాజరైన నియోజకవర్గ ప్రజలు**

**వలిగొండ శుభ తెలంగాణ :** భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేసిన పైళ్ల శేఖర్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ఈ జిల్లాకు లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహంతో వచ్చిన తెలంగాణకు యాదాద్రి భువనగిరి అని పేరు పెట్టుకున్నాం జిల్లాగా ఏర్పాటు అయిన తర్వాత అభివృద్ధి అమోఘంగా జరిగింది. అందుకోసం కారు గుర్తుకు ఓటు వేసి మన పైళ్ళ శేఖర్ రెడ్డిని హ్యాట్రిక్ విజయంతో గెలిపించుకుని ఈ భువనగిరిని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఇక్కడ కాలేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మిస్తున్న బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా త్వరలోనే నీళ్లు అందిస్తామని లక్ష ఎకరాలకు వీటి ద్వారా రైతులు లబ్ధి పొందుతారని, ధరణి పోర్టల్ ద్వారా రైతుల కష్టాలు తీరిపోయాయని అన్నదాతలు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని అని అన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తాం అని అంటున్నారు ధరణి పోతే మళ్ళీ అన్నదాతల మధ్య కొట్లాటలు వస్తాయని కాంగ్రెస్ వారికి తెలియకనే చెబుతున్నారు. అవినీతి వస్తుంది పైరవీకారుల కాంగ్రెస్ పార్టీ రాని వ్వవద్దని కాంగ్రెస్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ వస్తే కరెంటు మాయమవుతుందని అన్నారు. మీకు మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? కావాలా లేదా 24 గంటలు కరెంటు ఇచ్చే టిఆర్ఎస్ కావాలా..?

భువనగిరిలో ఐటి హబ్ ఏర్పాటు చేస్తాం

తనకున్న సర్వే ప్రకారం 50 వేల మెజారిటీతో భువనగిరిలో గెలుస్తున్నామని ఆయన అన్నారు తెలంగాణ అభివృద్ధి కోసం పొన్నాల టిఆర్ఎస్ వైపు వచ్చారు మళ్లీ టిఆర్ఎస్ను గెలిపించుకుందామని అని అన్నారు. యాదాద్రిలో భూముల రేట్లు అమాంతం పెరిగాయని ఎక్కడ చూసినా లక్షలు కాకుండా కోట్లలో రేట్లు పలుకుతున్నాయని అందరి బాగు కోసం మాత్రమే ఈ మేనిఫెస్టో విడుదల చేశాము దీనికోసం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.

# భారీగా పట్టుబడ్డ గంజాయి



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ ఎ. చంద్రయ్య, సరూర్నగర్ ఎక్సైజ్ సూపర్డెంట్ టి. రవీందర్ రావు ఆదేశాల మేరకు గంజాయిని రవాలను నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు. తనిఖీ చేశామని రంగారెడ్డి జిల్లాలోకి సెలవు దినాలను ఆసరాగా చేసుకొని భారీగా గంజాయిని రాష్ట్రం దాటించాలనుకున్న నేరస్తుల ఆశను హయత్ నగర్ ఎక్సైజ్ అధికారులు, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సరూర్నగర్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహిస్తూ అబ్దుల్లాపూర్మెట్ వద్ద ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేస్తుండగా విశాఖపట్నం, భద్రాచలం నుండి హైదరాబాదుకు వచ్చే ఒక ప్రైవేటు వాహనంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా ఒకరి వద్ద ఏడుపాలిటీ ప్యాకెట్లు 28 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నాము అని వివరించారు. అనంతరం వేరొక వాహనంలో ఒక మైనర్ బాలుడు వద్ద ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇద్దరు వ్యక్తుల నుంచి 33 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేసి ఇద్దరినీ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మైనర్ బాలుని స్టేట్ హొూమ్ కు, మరో వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

# జిల్లా నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

జిల్లా నోడల్ అధికారులతో సమీక్ష సమావేశంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్.



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లాలోని నోడల్ అధికారులు ప్రతి ఒక్కరూ తమ విధులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలియజేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని స్వీప్, ఫిర్యాదులు, ఎన్నికల ఖర్చులు, ఎన్ఐసీ, ఎంసీఎంసీ, ఎంసీసీ నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల సమయంలో ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదుల విషయమై లా ఆఫీసర్ చంద్రావతిని అడిగి తెలుసుకొన్నారు. ఏ రోజు వచ్చిన ఫిర్యాదులపై అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. దీంతో పాటు జిల్లా వ్యాప్తంగా స్వీప్క సంబంధించి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణితో మాట్లాడుతూ జిల్లాలో స్వీప్క సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ గౌతమ్ వివరాలను అడిగి తెలుసుకొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని యువత ఓటు వేసేలా చూడాలన్నారు. దీంతో పాటు ఓటు హక్కు గురించి యువతీ యువకులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించాల్సిందిగా పేర్కొన్నారు. ఓటు ఎంతో విలువైందని దాని ప్రాముఖ్యతను తెలియజేసి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ విషయంలో ఓటింగ్ శాతం పెరిగేందుకు అనుసరించాల్సిన విధానాలను, సలహాలు, సూచనలు కలెక్టర్ ఈ సమావేశంలో వివరించారు. ఓటు విలువ (ఎథిక్స్) ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని,డబ్బులకు ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు తెలియజెప్పాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్ఐసీ ఆధ్వర్యంలో చేపట్టే విధివిధానాలపై ఇప్పటి వరకు వారు చేసిన పనులపై కలెక్టర్ సంబంధిత నోడల్ అధికారులు సహాసిని, భానుప్రకాశ్ రెడ్డి లను అడిగి తెలుసుకొని అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఎంసీఎంసీ ఆధ్వర్యంలో మీడియా మానిటరింగ్ కమిటీ ఇప్పటి వరకు చేపట్టిన అంశాలపై డీపీఆర్వోను అడిగి తెలుసుకొన్నారు. మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ టీమ్స్ పనితీరుపై విధులు ఎలా నిర్వహిస్తున్నారు, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టారు.తదితర వివరాలను డీడబ్ల్యుఓ కృష్ణారెడ్డిని కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి ఖర్చులపై తీసుకొన్న చర్యలు గురించి డీసీవో శ్రీనివాసమూర్తి ద్వారా సంబంధిత వివరాలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ గౌతమ్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు పద్మజారాణి, చంద్రావతి, శ్రీనివాసమూర్తి, కృష్ణారెడ్డి, కిరణ్ కుమార్, సుహాసిని, భానుప్రకాశ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్....



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రగతి భవన్ లో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపుర్ రాజు తో కలిసి బీఫామ్ అందుకున్నారు.

## రెడ్యా గెలుపు ఖాయం

- నిత్యం ప్రజలలో ఉండే నాయకుడు రెడ్యానాయక్
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు టేకుల యాదగిరి రెడ్డి



**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**డోర్నకల్ లో రెడ్యానాయక్ గెలుపు ఖాయమని తొర్రూర్ మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు టేకుల యాదగిరి రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే రెడ్యానాయక్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా బీఫాంను అందుకున్న సందర్భంగా డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న రెడ్యానాయక్ టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజలకోసమే పరితపించే రెడ్యానాయక్కు ఈ ఎన్నికల్లో కనివినీ ఎరగని రీతిలో మెజార్టీ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు కట్టబెడుతారన్నారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు.

## సీపీఐ (యంయల్) ఎమ్మెల్యే అభ్యర్థిగా మామిండ్ల రమేష్ రాజా



**పాలకుర్తి శుభ తెలంగాణ :** సీపీఐ (యంయల్) లిబరేషన్ పాలకుర్తి అసెంబ్లీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజాను పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి ప్రకటించారు. సీపీఐ (యంయల్) లిబరేషన్ పార్టీ గత ఎన్నికల్లో పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాలలో తొలిసారిగా పోటీ చేసింది. 2018 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మామిండ్ల రమేష్ రాజా ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయనున్నారు. ప్రస్తుతం ఆ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఐదు సీట్లలో ఒంటరిగా పోటీ చేస్తుంది. పాలకుర్తి నియోజకవర్గం కేంద్రానికి చెందిన రమేష్ రాజా గత పాతికేళ్లుగా వామపక్ష ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్నారు. ప్రముఖ యువ కవి, రచయితగా గుర్తింపు పొందిన రమేష్ రాజా ఉద్యమకారుడిగా, జర్నలిస్టుగా జెమిలిగా కొనసాగారు. జాతీయ నిర్మాణం కలిగిన సీపీఐ (యంయల్) లిబరేషన్ పార్టీని చారిత్రక నేపథ్యం ఉన్న పాలకుర్తి గడ్డపై ఏర్పాటు చేసి పార్టీ విస్తరణకు తోడ్పడ్డారు. జనగామ జిల్లా కార్యదర్శిగా ఐదేళ్లపాటు పనిచేసి గత ఏడాది రాష్ట్ర కార్యదర్శి బాధ్యతల్లోకి వచ్చారు. పాలకుర్తి ప్రాంత సమగ్ర అభివృద్ధిపై, సామాజిక న్యాయంపై అనేక అంశాలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ నిలదీస్తూ పోరాటాలని కొనసాగిస్తున్నారు. ప్రశ్నించే గొంతుకగా బలంగా వినిపిస్తున్నారు. పాలకుల వొత్తిళ్లను నిర్బంధాలను ఎదుర్కొంటూ ఎర్ర జెండా యొక్క వారసత్వాన్ని చాటుతున్నారు. రమేష్ రాజాను అభ్యర్థిగా ప్రకటించడం పట్ల వామపక్ష, కమ్యూనిస్టు ఉద్యమ శ్రేణులు సామాజిక, ప్రజాతంత్ర శక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

**పాలకుర్తి సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయం కోసం గెలిపించండి : మామిండ్ల రమేష్ రాజా**

పాలకుర్తి నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న సీపీఐ (యంయల్) లిబరేషన్ పార్టీని గెలిపించాలని, ఈ ప్రాంత విప్లవ వారసత్వాన్ని చాటి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో రమేష్ రాజా మీడియాతో మాట్లాడారు. పాలకుర్తి ప్రాంతాన్ని 70 ఏళ్లుగా ఒకే సామాజిక వర్గం తమ గుప్పిట పెట్టుకొని పరిపాలన చేస్తుందని, పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కనీసం ప్రాథమిక అవసరాలు, మౌలిక సదుపాయాలు లేని పరిస్థితిలో నియోజకవర్గ కేంద్రం ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ నేటికి ఏర్పాటు కాకపోవడం, 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చకపోవడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో దశాబ్దాలకు పైగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను, ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి తమ పార్టీ పోరాడుతూ వచ్చిందని, తమను గెలిపిస్తే అభివృద్ధిని చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎర్రజెండా సత్తాను చాటుతామని, నూతన చరిత్రకు తాము నాంది పలుకుతామని రమేష్ రాజా అన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు...



**నల్గొండ జిల్లా. శుభ తెలంగాణ :** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, యంపిటిసిలు, సుమారు 500 వందల మంది %దీ=ాా% పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిక నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక... పార్టీలో చేరిన వారిలో నకిరేకల్ కౌన్సిలర్లు, 08వ వార్డు పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి, 09వ వార్డు చెవుగోని రజిత - శ్రీనివాస్, 15వ వార్డు యాసారపు లక్ష్మి - వెంకన్న, 05వ వార్డు యువనాయకులు వంటేపాక శ్రీకాంత్, వల్లభాపురం సర్పంచ్ (యంపిటిసి) , ఓగోడ్ యంపిటిసి, %ూాజూ% చైర్మన్, మాజీ సర్పంచులు తదితరులు చేరారు. చిట్యాల నుండి మాజీ యం.పి.పి, మాజి మండల పార్టీ అధ్యక్షులు, తాళ్లవెల్లంల సర్పంచ్ యంపిటిసి , వెంబాయి సర్పంచ్, పేరేపల్లి సర్పంచ్, ఉద్యమ నాయకులు, మాజీ సర్పంచులు, దేవాలయ కమిటీ చైర్మన్, వార్డు మెంబర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు చేరారు..

నార్కెట్పల్లి నుండి మాంద్ర సర్పంచ్ , యం యెడవల్లి సర్పంచ్ ,చిన్నతుమ్మలగూడెం సర్పంచ్ , వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, నాయకులు చేరారు.. కట్టంగూర్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మాద యాదగిరి , అయిటిపాముల సర్పంచ్ , బోల్లెపల్లి సర్పంచ్, ఈదులుర్ సర్పంచ్, మునుకుంట్ల సర్పంచ్, ముత్యాలమ్మగూడెం సర్పంచ్, ఇస్మాయిల్ పల్లి సర్పంచ్, చెర్వుఅన్నారం యంపిటిసి మాజీ సర్పంచులు, మాజీ యంపిటిసిలు, వార్డు మెంబర్లు చేరారు..

కేతపల్లి మండలం నుండి మాజీ యం.పి.పి, కొర్లపాహడ్ యంపిటిసి, కాసానగోడు యంపిటిసి, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, తదితరులు చేరారు రామన్నపేట మండలం నుండి రామన్నపేట పట్టణ సర్పంచ్, దుబ్బాక యంపిటిసి, సింగల్ విండో డైరెక్టర్, వివిధ గ్రామాల వార్డుల మెంబర్లు,నాయకులు చేరారు..

## కర్ణాటక డిప్యూటీ సీఎంను కలిసిన దండెం రాంరెడ్డి..



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ని బెంగళూర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం సీఎం నీ శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకై వివిధ రాజకీయాల అంశాలు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి ఆయనతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి, వార్డు మెంబర్ కాంటేకర్ రాహుల్, సేవాదళ్ చైర్మన్ రాంబాబు, ఉసిగారి మధు తదితరులు పాల్గొన్నారు.

## సిరులు కురిపిస్తున్న జననీ సీడ్స్ వారి పత్తి విత్తనాలు



**శుభ తెలంగాణ :**లింఘాల ఘనపురం: మండలంలోని రెడ్డి పురం గ్రామంలో గాదె బాల సౌ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో జననీ సీడ్స్ వారి సర్కార్ బిజీ2 పత్తి విత్తన ప్రదర్శన క్షేత్రాన్ని నిర్వహించారు.తన 6 ఎకరాలలో వేసిన పత్తి వెరైటీ సర్కార్ బిజీ2 పత్తి ప్రదర్శన కే క్షేత్రాన్ని వివిధ గ్రామాల నుంచి 500 మంది రైతులు సందర్శించారు.సర్కార్ పత్తి పంటను చూసిన రైతులు చాలా బాగుందని చెట్టుకు 80 నుండి 90 కాయలు వరకు ఉన్నాయి అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జననీ సీడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు సర్కార్ బిజీ %××% విత్తనం కాయ సైజు లావుగా ఉంటుందని,ఎటువంటి బెట్ట పరిస్థితులను అయినా తట్టుకుంటుందని.రానున్న కాలంలో రైతులు జననీ సీడ్స్ వారి సర్కార్ విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందగలరని రైతులకు చెప్పారు.మా జననీ సీడ్స్ కంపెనీలో మరో రెండు రకాలు ఆకాష్ బిజీ%శ్రీశ్రీ% మరియు జైకిసాన్ బిజీ%శ్రీశ్రీ %విత్తనాలు కూడా ఎంతో మేలు చేసే రకాలని రైతులకు వివరించారు.సర్కార్ బిజీ పంటను చూసిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్స్ సుదర్శన్ ఫెర్టిలైజర్స్ డిపో వేణు,ప్రవీణ్ రెడ్డి,ఆర్ఎం వాస శంకర్రావు మరియు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు

## గౌడ కులస్తుల సంక్షేమం, అభివృద్ధి BRS పార్టీతోనే అని మండల BRS పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య పెద్దవంగర అన్నారు.



**శుభ తెలంగాణ :**సోమవారం రోజున చిన్నవంగర గ్రామంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు %దీ=ాా% నాయకులు %చీ=×% పాకనాటి సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వంత ఖర్చులతో నిర్మిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంతమహేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం భూమి పూజ కార్యక్రమనికి మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి గారితో కలిసి కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోయడం జరిగిందనీ తెలిపారు.

తరువాత మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు గౌడ కులస్తుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ ఎన్నికలలో ప్రతి ఒక్కరు సమన్వయతో సమిష్టిగా పని చేసి, మంత్రి గెలుపుకు పనిచెయ్యాలని కార్యకర్తలను కోరారు.ఈకార్యక్రమంలో మాజీ %ూవీజ% చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండపల్లి విజయపాల్ రెడ్డి,%దీ=ాా% నాయకులు జలగం శేఖర్,గౌడ కుల సంఘం అధ్యక్షులు బొమ్మెరా శ్రీనివాస్,బొమ్మెరా సోమన్న, %ూాజూ% డైరెక్టర్ అనపురం రవి,గరిగంటి నవీన్, గ్రామ యూత్ అధ్యక్షులు బొమ్మెరా నగేష్,లింగన్న,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు...

## ఎలుకుర్తి హవేలీ గ్రామంలో దుర్గామాత ప్రతిష్టాపన



**శుభ తెలంగాణ :**గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలో ని. గొల్లవాడ లో రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించారు. అనంతరం పురోహితులు భాగవతుల మోహన్ శర్మ చే మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు. ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ దాసరి సరళా దేవి కి ఘనంగా నివాళి



రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ : ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎం సి పి ఐ (యు) కేంద్రకమిటీ సభ్యురాలు అమరజీవి కామ్రేడ్ దాసరి సరళా దేవి 12వ వర్ధంతి కార్యక్రమం ఎం. ఏ. నగర్లో ఏ. పుష్ప అధ్యక్షతన జరిగింది.కార్యక్రమానికి హాజరు అయిన ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి సరళా దేవి చిత్రపటానికి పూలమాల వేశారు.అనంతరం ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కుంభం సుకన్య మాట్లాడుతూ..గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎం సి పి ఐ (యు) నిర్వహించిన భూ పోరాటం లో పాల్గొని అంచలంచలుగా పార్టీ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగిన నాయకురాలు అని అన్నారు. ఒకచిన్న ప్రైవేట్ స్కూల్ లో టీచర్ గా పనిచేస్తూ మియాపూర్ లో పార్టీ నిర్వహించిన భూ పోరాటం లో 1997 లో స్టాలిన్ నగర్ నిర్మాణంలో భాగం అయినారు. ఓంకార్ క్లాస్ విని పార్టీ విధానానికి కట్టుబడి పనిచేయాలని పార్టీలో ముందుకు సాగుతూ వచ్చారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన భూ పోరాటంలో అనేక ప్రజా పోరాటాలలో అమరజీవులు కామ్రేడ్స్ తాండ్ర కుమార్, యం.డి.యూనుస్ మియా లతో కలిసి ముందుండి పోరాడినారు. ఒకపక్క ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తూనే ఆనాటి స్త్రీ శక్తి సంఘటన సంఘంలో రంగారెడ్డి జిల్లా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. పార్టీ స్టాలిన్ నగర్,ముజాఫర్ అహ్మద్ నగర్ లలో నిర్మాణం చేసిన పాఠశాలకు బాధ్యత వహిస్తూ పార్టీ,మహిళా సంఘం లో బాధ్యత నిర్వహిస్తూ పాఠశాల టీచర్ గా కొనసాగింది. కొంతకాలంకి పార్టీ ప్రభుత్వానికి అదే పాఠశాలలను వదిన భర్తగా తనకు ప్రభుత్వ టీచర్ పోస్ట్ ఇస్తామని ప్రభుత్వం అన్నప్పటికీ తిరస్కరించి పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ కొనసాగించవచ్చారు కామ్రేడ్ సరళ దేవి . ఆనాటి స్త్రీశక్తి సంఘటన దేశవ్యాప్త మహిళా సంఘం ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు గా ఆవిర్భవించి నపుడు రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా, తర్వాత ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యత నిర్వహించారు. పార్టీలో శేరిలింగంపల్లి మండల కమిటీ సభ్యురాలు,ఆ తదనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా కేంద్ర కమిటీ సభ్యురాలుగా కొనసాగుతూ వచ్చారు.ఎం సి పి ఐ (యు) నిర్వహించే కార్యక్రమాలుకు ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలలో కూడా హాజరు అవుతూ ప్రజా ఉద్యమాల పాల్గొంటూనే కుటుంబాన్ని సరిదిద్దుకుంటూ వచ్చింది. కామ్రేడ్ సరళ దేవి రంగారెడ్డి జిల్లా మియాపూర్ ప్రాంతం లో అలుపెరగని దీక్షతో పోరాటాలు నిర్వహించారు.2001 శేర్లింగంపల్లి మున్సిపల్ ఎన్నికలలో లింగంపల్లి వార్డ్ కౌన్సిలర్ గా,2006 లో ఖైరతాబాద్ శాసనసభ ఉప ఎన్నికకు శాసన సభ్యురాలిగా, 2009 లో చేవెళ్ల పార్లమెంట్ నియోజవర్గానికి పార్టీ అభ్యర్థిగా పార్టీ పోటీలో నిలబెట్టింది.మియాపూర్ ప్రాంతంలో బస్తీలు నిలబడడానికి జరిగిన పోరాటంలో అనేకసార్లు జైలుకు వెళ్లారు. అనేక కేసులకు హాజరవుతూనే పార్టీ ప్రజా సంఘాల కార్యక్రమాలలో పాల్గొన్నారు. మహిళలకు ఒక ధైర్యంగా అందరికంటే ముందు భాగంలో ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ ఇచ్చిన అనేక కార్యక్రమాలు బలపరుస్తూ ముందుకు సాగినారు. కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ 2011 అక్టోబర్ 16న అమరురాలు అయింది కామ్రేడ్ దాసరి సరళ దేవి . కామ్రేడ్ సరళాదేవి అమరజీవులు కామ్రేడ్స్ తాండ్ర కుమార్, యునూస్ మియా గార్లకు వెన్నుదన్నుగా నిలిచి ఒక మహిళగా వెనకడుగు వేయకుండా ముందున్నారు. పార్టీ అనతి కాలంలోనే ఒక మహిళా ఉద్యమ నాయకురాలిని కోల్పోవడం జి మహిళా ఉద్యమానికి పార్టీ నిర్మాణానికి తీరని లోటు కనిపిస్తుంది.

ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు నాయకురాలు గూడ లావణ్య,జి శివాని,ఎండీ సుల్తానా బేగం,ఎండీ రజియా,శ్రీలత కె.జయమ్మ తదితరులు పాల్గొన్నారు
కామ్రేడ్ అంగడి పుష్ప
కార్యదర్శి
ఏ ఐ ఎఫ్ బి డబ్ల్యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ


## 100 వ రోజుగడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర



శుభ తెలంగాణ : అలుపెరుగని ప్రయాణం చేస్తూ అడుగడుగునా ప్రజా సమస్యలు తెలుసుకొని- ప్రభుత్వ మొండి వైఖరిని ఎండ కడుతూ ప్రజా ఆశీర్వాదంతో ఈసారి శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని పాదయాత్ర చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ని అభినందించిను- దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు
నా అడుగుజాడల్లో నడుస్తాడు అభివృద్ధికి పాటుపడతాడు ముందుండి నడిపిస్తా ఈసారి రవికుమార్ యాదవ్ ని ఆశీర్వదించండి అసెంబ్లీకి పంపండి ూ-మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తలపెట్టిన గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్ర నేటితో వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పాపి రెడ్డి కాలనీ రాజీవ్ గృహకల్ప లో వందరోజుల సభను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు, శేర్లింగంపల్లి మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్స్, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా ,యువమోర్చా, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రఘునాథన్ రావు మాట్లాడుతూ యువకుడు ఉత్సాహవంతుడు ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి ప్రజా పోరాటం చేస్తున్న రవికుమార్ యాదవ్ కి ఈసారి భారతీయ జనతా పార్టీ నుండి టికెట్ ఆశిస్తూ ముందు వరుసలో ఉన్నారు కావున మీరందరూ అతని గెలిపించి అసెంబ్లీ పంపించినట్లయితే ప్రజా సమస్యలపై ఎనలేని పోరాటం చేస్తూ మీ మధ్యలో ఉంటాడు కావున అతని గెలిపించి మీ సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేశారు.
10 సంవత్సరాలలో తొమ్మిది వేల కోటతో అభివృద్ధి చేశానని చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే సరైన రోడ్లు ఉన్నాయా?సైరైన విద్యాలయాలు ఉన్నాయా?, సరిగ్గా మంచినీరు అందుతుందా?, ప్రజల ఆరోగ్యానికి భద్రత ఉందా? అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాయా? నిరుద్యోగ భృతి సంగతేంటి? ఇలా చెప్పుకుంటూ పోతే నియోజకవర్గంలో కోకొల్లలు సమస్యలు పాదయాత్రలో తమ దృష్టికి వచ్చాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తెలిపారు, అంతేకాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేసి,భూకబ్జాలకు పాల్పడుతూ అక్రమాస్తులు సంపాదిస్తున్నారని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.
ఏది ఏమైనా రేపు రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే మీ అందరి ఆశీర్వాదంతో ఎన్నికలలో విజయం సాధించి తమ దృష్టికి వచ్చిన సమస్యలపై వెంటనే దృష్టి సాధిస్తానని ఈ అక్రమార్కుల భరతం పట్టి ప్రజా రంజక పాలన అందిస్తారని ఓటర్లను కోరారు.

# పనిచేయని ఎస్బిఐ నెట్ బ్యాంకింగ్ సేవలు

## తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారులు



చౌటుప్పల్. శుభ తెలంగాణ : దేశంలోనే నెంబర్ వన్ బ్యాంకుగా పేరున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ, అందులో ఉన్న ఖాతాదారులకు శనివారం ఉదయం నుండి ఎస్బిఐ కి చెందిన ఫోన్ పే, గూగుల్ పే, ఏటీఎం కార్డు ద్వారా నగదుల లావాదేవీలు జరగకపోవటం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
చౌటుప్పల్ తో పాటు వివిధ మండలాలు ప్రజలు అత్యధికంగా ఖాతాలు ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శనివారం నుండి ఎటువంటి సేవలు వినియోగదారులకు అందటం లేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా సెలవులు ఉండడంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, చిరు వ్యాపారులు అందరు కూడా పట్టణంలోని దుకాణాల్లో సరుకులు బట్టలు కొనేందుకు భారీగా తరలి వెళ్లారు. సరుకులు కొన్న తర్వాత చాలావరకు ఫోన్ పే ,నెట్ బ్యాంకింగ్ ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేసే విధానం ప్రస్తుతం కొనసాగుతుంది. అయితే ఖాతాదారులు వేల మంది శనివారం ఉదయం నుండి ఫోన్ పే నెట్ బ్యాంకింగ్ ఆన్లైన్ సేవలు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఖాతాదారులు చెప్తున్నారు. నెట్ బ్యాంకింగ్ ఫోన్ పే సేవలు నిలిచిపోవడంతో బ్యాంక్ అధికారులు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆది,సోమ వారాలు కూడా పనిచేయకపోవడంతో లబోదిబోమంటున్నారు. మిగతా బ్యాంకులు సేవలు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా కొనసాగుతున్నాయని వివిధ బ్యాంకు ఖాతాదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు స్పందించి బ్యాంక్ ఆన్లైన్ నెట్ బ్యాంకింగ్ ఫోన్ పే సేవలు సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. యూపీఐ పేమెంట్ లు ఫెయిల్ కావడం, బ్యాలెన్స్ చెక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురై ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా గూగుల్ పే, ఫోన్ పే, పేటియం వంటి యూపీఐ పేమెంట్ లు ఫెయిల్ కావడంతో ప్రజలు మండిపడుతున్నారు. అయితే టెక్నాలజీ అప్డేట్ కారణంగా సేవలో అంతరాయం కలగవచ్చని ఈనెల 14న ఎస్బిఐ ప్రకటించగా ఇంకా ఎన్నిరోజులు అని చెప్పి ప్రజల ప్రశ్నిస్తున్నారు. వెంటనే నెట్ బ్యాంకింగ్ సేవలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ అధికారులను బ్యాంక్ ఖాతాదారులు కోరుతున్నారు.

**నెట్ బ్యాంకింగ్ సేవల అంతరాయాన్ని తొలగించాలి.**

బొమ్మిరెడ్డి జీవన్ రెడ్డి. చౌటుప్పల్
గత మూడు రోజుల నుంచి నెట్ బ్యాంకింగ్ సేవలలో అంతరాయం కలగడం వలన ఫోన్ పే, గూగుల్ పే వంటి సౌకర్యాలను పొందలేకపోతున్నాం. ఏటీఎం ద్వారా డబ్బులు తీయాలన్నా తీవ్ర ఇబ్బంది కలుగుతుంది ఫోన్ పే, గూగుల్ పే ద్వారా పంపించాలన్న, బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలన్న నెట్ బ్యాంకింగ్ సేవలు పనిచేయడం లేదు, అధికారులు వెంటనే స్పందించి సేవలలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని మనవి.

# యువత ఈ రోజుల్లో ఎక్కువగా స్వయం ఉపాధి వైపే



రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ వెల్లడి
యువత ఈ రోజుల్లో ఎక్కువగా స్వయం ఉపాధి వైపే వడివడిగా అడుగులు వేస్తున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. సోమవారం లింగంపల్లి డివిజన్ బాపునగర్ లో ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్,(మేన్స్ బోటిక్ )ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చాలామంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పుస్తకాలతో కుస్తీలు పడుతున్న పరిస్థితి మనం చూస్తూనే ఉన్నామన్నారు. కానీ కొందరు యువకులు అ%శీ%దుకు భిన్నంగా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ.. తమతో పాటు మరికొంతమందికి ఉపాధి కూడా చూపించే విధంగా ఆలోచిస్తున్నారని చెప్పారు. యువత ఎప్పుడైతే స్వయం ఉపాధి వైపు ఆలోచించడం మొదలు పెడతారో వారి ఆర్థిక అభివృద్ధి కూడా పెరుగుతూ వస్తుందని వివరించారు. అలాంటి వారికి ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు ఎంతో ప్రోత్సాహకంగా నిలుస్థాయి కానీ... ప్రభుత్వం స్వయం ఉపాధి చేసుకోవాలనే వారికీ సబ్సిడీ రుణాలు అందియడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమం షాప్ యజమాని కే ఏస్ రెడ్డి, నాయకులు రాములు గౌడ్,బేరి రాంచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి బతుకమ్మ పండుగ

- నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్



చౌటుప్పల్. శుభ తెలంగాణ :.పువ్వులను పూజించే అరుదైన, గొప్పదైన సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజశేఖర్ అన్నారు. నేడు నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను సోమవారం కాలేజీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముందు తరాల నుండి భవిష్యత్ తరాలు అందుకుంటున్న గొప్ప విలువైన సంస్కృతి బతుకమ్మ సంస్కృతి, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, అరవిందో జూనియర్ ప్రిన్సిపాల్ చిలువేరు దుర్గయ్య, డైరెక్టర్స్ వాలుగొండ శ్రీనివాస్, పానుగుళ్ల మల్లేష్, కట్టెల లింగస్వామి అధ్యాపకులు అంజయ్య, శీనప్ప, లింగయ్య, రాములు, నాగలక్ష్మి, మహేష్, కల్యాణి, ప్రియాంక, వినిత, మాధురి, మాధవి విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలనుండి కొనసాగుతున్న వలసలు...

- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్...



కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సమక్షంలో సీనియర్ నాయకులు సాయి బాబా, నయీమ్, మామ్మి ఆధ్వర్యంలో కిశోరె యాదవ్, దుర్గ ప్రసాద్, సాయి కుమార్, కురుమూర్తి, ఫజల్, షోయబ్, వెంకటేష్ యాదవ్ లు సుమారు 200 మంది పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరిన కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మరెన్నో కార్యక్రమాలతో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, రషీద్ బేగ్, పర్శ శ్రీనివాస్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహీం, అబేద్, మసూద్, నగేష్, దిలీప్, చెట్ల వెంకటేష్, ఇమ్రాన్, చిన్న చౌదరి, మహేష్, తెలంగాణ సాయి, జునైద్, నారాయణ,మహిళా నాయకురాలు, యువకులు పాల్గొన్నారు.


## వాహన తనిఖీలో పట్టుబడ్డ భారీ నగదు

- 50 వేలకు మించి నగదు ఉంటే సరైన పత్రాలు చూపించాలి
- ఎన్నికల కోడ్ అమలను ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలి



వలిగొండ శుభ తెలంగాణ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పోలీసుల వాహన తనిఖీలో భాగంగా సోమవారం రోజున మధ్యాహ్నం భువనగిరి చిట్యాల హైవేపై వలిగొండ ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగానే వలిగొండ కు చెందిన వ్యక్తి వద్ద 2,50,000 రూపాయలను, మరొక వ్యక్తి 3,01,650 రూపాయలను తీసుకువెళు చుండగా పోలీసులకు పట్టుబడినారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వ్యక్తి పట్టుబడిన డబ్బులకు సంబంధించిన పత్రాలు పోలీసులకు సమర్పించలేకపోయారు. దీనితో డబ్బును స్వాధీనపరచుకొని ఈ మొత్తాన్ని డీటీవో భువనగిరి ఆఫ్ ఆఫీస్ కి బదిలీ చేయడం జరిగింది. 50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్లినట్లయితే దానికి సంబంధించిన పత్రాలు చూపించాల్సి ఉంటుందని అని వలిగొండ ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తెలియజేశారు.

## శ్రీ గాయత్రీ దేవి ఆలంకరణలో చండిక అమ్మవారు



శుభ తెలంగాణ : పాలకుర్తి: శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా నిర్వహించారు.రెండవ రోజు చండిక అమ్మవారు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మవారికి చండీ హోమం నిర్వహించారు. భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు.ఆలయ ఈవో బి లక్ష్మీప్రసన్న కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని బీసీ కులాలు అభివృద్ధిలోకి రావాలి.




**రంగారెడ్డి శుభ తెలంగాణ :**
నాయీ బ్రాహ్మణ "వెబ్ పోర్టల్" ఆవిష్కరణ సభలో డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు.(ప్రపంచవ్యాప్తంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను అందిపుచ్చుకొని బీసీ కులాలు అభివృద్ధిలోకి రావాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు అన్నారు.
వృత్తుల ఆధునీకరణ, వృత్తి పరికరాలలో నవీకరణ, సాంకేతిక నైపుణ్యాలు, వృత్తులలో నిపుణత సాధించే దిశగా నూతన సాఫ్ట్ వేర్ లను ఉపయోగించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ వకుళాభరణం సూచించారు. సోమవారం నాడు కాచిగూడ లోని ఓ ప్రముఖ హోటల్ లో నాయీ బ్రాహ్మణ డాట్ కామ్ సంస్థ రూపొందించిన నాయీ బ్రాహ్మణ "వెబ్ పోర్టల్". మన "ఇ క్స్పర్ట్ ఇన్ ఆప్ "ను. ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు లాంఛనంగా ప్రారంభించారు.
ఈ సంస్థల వ్యవస్థాపకుడు నడి గొట్టు సంతోష్ కుమార్ కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆత్మీయ అతిథులుగా సాంకేతిక నిపుణులు కళ రాజ్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ మర్రి. శ్రీనివాస్, ఎన్ .తిరుపతి రాకేష్ చేర్యాల తదితరులు పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణ వృత్తిలో ఉన్నవారికి, విద్యా, ఉద్యోగ రంగాలలోని వారికి, సామాజిక, రాజకీయాలలోని వారికి సంబంధించిన అన్ని అంశాలకు సంపూర్ణమైన సమాచారాలను ఈ వెబ్ పోర్టల్ లో, ఆప్ లో అందుబాటులో ఉంచడం గొప్ప విషయం అని డాక్టర్ వకళాభరణం నిర్వహకూలను అభినందించారు.
»»Manaexpertinμμn|t www.Nayeebrahmana.com పోర్టల్ లో.ఉచితంగా తమ వివరాలను నమోదు చేసుకుని అన్ని సౌకర్యాలను, ప్రయోజనాలను ఉపయోగించుకోవచ్చని ఫౌండర్ నడిగోట్టు సంతోష్ కుమార్ తెలిపారు.

## ఖమ్మంలో బిఆర్ఎస్ కి ఓటమి తప్పదా?

- తుమ్మల రాకతో కాంగ్రెస్ లో పెరిగిన జోష్
- ప్రత్యేక వ్యూహంతో తుమ్మల, పొంగులేటి
- రసకందయంగా మారబోతున్న ఖమ్మం రాజకీయం



**ఖమ్మం శుభ తెలంగాణ :**ఖమ్మంలో రాజకీయాలు రసవత్తరంగా మారబోతున్నాయి.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలో చేరడం,ఖమ్మంలో రాహుల్ గాంధీతో బహిరంగ సభ నిర్వహించడంతో ఖమ్మం రాజకీయాలు పూర్తిగా మారాయి.ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో రావడంతో కాంగ్రెస్ లో జోష్ పెరిగింది. దీనితో బిఆర్ఎస్ కి ఓటమి తప్పదా అనే ప్రచారాలు జరుగుతున్నాయి.పొంగులేటి,తుమ్మల పార్టీ గెలుపుకై ప్రత్యేక వ్యూహంతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఇద్దరు ప్రధాన నేతలు రంగంలోకి దిగడంతో బిఆర్ఎస్ పార్టీ నుండి 12 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇలా జరిగితే ఖమ్మంతో సహా 10 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని అనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు.ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రత్యర్థులు ఎత్తుకు పై ఎత్తులు వేసే విధంగా కార్యాచరణ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బస్వాపూర్ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



**శుభ తెలంగాణ :** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామంలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనరసింహ సమక్షంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ జంగం సావిత్రమ్మ-సిద్దయ్య స్వామి , మాజీ ఉపసర్పంచ్ మరియమ్మ-ఇసాక్ ,ప్రస్తుత వార్డ్ మెంబర్ బెగరి మంగ పుట్ట అనిత,డప్పు దుర్గయ్య ,సూరంపల్లి సుధాకర్ , బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరేశం స్వామి ,గ్రామ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు సడక్ మైబు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కప్పడిదల విట్టల్ ,మల్లేశం గౌడ్ ,వెంకట్ రెడ్డి ,చాకలి కృష్ణ, ఆకుల లక్ష్మణ్ , శ్రావణ్, ప్రవీణ్ ,వీరేశం ,లక్ష్మణ్ ,నందు ,సత్యనారి ,అశోక్ ,బాగయ్య ,హరినాథ్ ,బబ్లు ,శేఖర్ పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి ,లక్ష్మారెడ్డి ,అంజయ్య, గోవర్ధన్ ,పట్లోళ్ల మాణిక్ రెడ్డి ,ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, నిరంజన్ , కరుణాకర్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరీ.



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.15లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హెూలీకేరీ లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను ఎంసిఎంసి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదిస్తూ, మంజూరు చేయాలని సూచించారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు మరియు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు.
సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి అని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నర్సింహ, అడిషనల్ పిఆర్ఓ బి.బాలేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.
జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా చే జారీ చేయనైనది.

## శేరిలింగంపల్లి లో బీజేపీ జెండా ఎగురవేయాలి - నాగోజీ నాగరావ్.



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుండి పార్టీ ని బలోపేతం చేయాలి - మునిరత్నం నాయుడు
ప్రతి ఒక్కరు రెట్టింపు ఉత్సహంతో పని చేసి శేరిలింగంపల్లి లో బీజేపీ జెండా ఎగురవేయాలి - గజ్జల యోగానంద్
ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో బీజేపీ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అసెంబ్లీ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్న క్రమంలో సోమవారం స్థానిక చందానగర్ క్రిస్టల్ గార్డెన్స్ నందు నిర్వహించిన అసెంబ్లీ సమావేశానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోజీ నాగరావ్ మరియు కర్ణాటక రాష్ట్ర శాసనసభ్యులు మునిరత్నం నాయుడు హాజరు అయ్యారు.ఈ సందర్భంగా నాగోజీ నాగరావ్ మరియు మునిరత్నం నాయుడు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుండి పార్టీ ని బలోపేతం చేయాలని, ఎన్నికల సమయం దగ్గరికి వస్తున్న తరుణంలో అహర్నిశలు పార్టీ గెలుపుకై కృషి చేయాలని, ఎన్నికల సమయం కావున అందరు రెట్టింపు ఉత్సహంతో పని చేసి శేరిలింగంపల్లి లో బీజేపీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎం.ఎల్.ఎ , యోగానంద్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని దృఢమైన సంకల్పం నిబద్ధత తో ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న కార్యకర్తలందరికీ అభినందనలు తెలుపుతూ, కార్యకర్తలందరు పార్టీ ఆదేశాలకు కట్టుబడి, నిరంతరం ప్రజలలో ఉంటూ బీజేపీ పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషి చేయాలనీ పిలుపు నిచ్చారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ ఎవరికి అవకాశం ఇచ్చినా నిబద్ధతో పనిచేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బీజేపీ జెండా రెపరెపలాడే దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని, బిజెపి భారీ మెజారిటీ తో గెలుస్తుందని యోగానంద్ ధీమా వ్యక్తం చేశారు.ఈ అసంబ్లీ స్థాయి సమావేశం లో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జులు ఆ పై స్థాయి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ నాయకులు మరియు డివిజన్ మోర్చా అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు మీదుగా బి ఫామ్ అందుకున్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా ముఖ్యమంత్రి ,బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చేతుల మీదుగా ప్రగతి భవన్ లో భీ ఫామ్ అందుకున్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ

## నేడే టేక్మాల్ మండలంలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ పర్యటన

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్
- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే సంగమేశ్వర్ గౌడ్




**శుభ తెలంగాణ :**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను సిడబ్ల్యుసి సభ్యులు %ట% మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ భరోసా ఆరు గ్యారంటీలను ప్రజల వద్దకు తీసుకురావడానికి మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ టేక్మాల్ మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించనున్నారు. మొదటి విడత పర్యటన వివరాలు ఉదయం 8:30 గంటల నుండి ప్రారంభం 1, బొడ్మట్పల్లి 9:30 గంటలకు 2, కాదులూర్ 11:00 గంటలకు 3, సాలోజిపల్లి 12:00 గంటలకు 4, తంప్లూర్ 1:00 గంటలకు 5, ఎక్లాస్పూర్-రంగన్నపల్లి 2:00 గంటలకు 2:30 భోజనం 6, ఎలకుర్తి 3:30 గంటలకు 7, శేరిపల్లి 4:30 గంటలకు 8, అచ్చన్న పల్లి 5:30 గంటలకు ఈ తెలిపిన గ్రామాలలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహ పర్యటించనున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు , సర్పంచులు , ఉప సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్లు,జిల్లా మరియు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా మరియు మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టేక్మాల్ కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు నిమ్మ రమేష్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే సంగమేశ్వర్ గౌడ్ లు ఒక ప్రకటనలో తెలిపారు

## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తాం

గ్రామాలలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు
పేదలకు శ్రీరామరక్షగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలు
టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**రోజురోజుకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి కెసిఆర్ కు ఓటమి భయం పట్టుకుందని టిపిసీసీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చైతన్య యాత్రలో భాగంగా చౌటుప్పల్ మండలం నేలపట్ల, కుంట్ల గూడెం, అంకిరెడ్డి గూడెం, జిల్లేడు చేలక, గుండ్ల బావి, సైదాబాద్ ,రెడ్డి బావి, కాట్రేవు, ఆరెగూడెం, పంతంగి గ్రామాలలో సోమవారం విస్తృతంగా గడపగడపకు పర్యటించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఒకసారి ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తామని, ప్రజలను గుండెల్లో పెట్టుకుంటామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ప్రభుత్వ పథకాలను ప్రతి నిరుపేద కుటుంబానికి అందజేస్తామని హామీ ఇచ్చారు. 9 ఏళ్లలో అసలు రేషన్ కార్డు ప్రజలకు ఇవ్వని చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు. రాష్ట్రంలో దళిత బంధు పథకాలను ఎంత మంది నిజమైన దళిత కుటుంబాలకు అందజేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంతమంది నిరుద్యోలకు నిరుద్యోగ భృతి కెసిఆర్ అందజేశారు అని ప్రశ్నించారు. ఈ తొమ్మిది సంవత్సరాల్లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్ని నోటిఫికేషన్లు వేశారో నిరుద్యోగులు గుర్తించాలని అన్నారు. అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పర్యటించిన ప్రతి గ్రామంలో అనేక మంది యువకులు వివిధ పార్టీల నుండి చలమల్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసమే పనిచేయాలని రాష్ట్రంలో, మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పన్నాల రాజిరెడ్డి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షులు పాలమాకుల నరసింహ, మునుగోడు నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఏదుళ్ల అరవింద్ రెడ్డి ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ, గుండు లక్ష్మణ్ యాట శంకరయ్య, వెంకటేష్, సురవి రాజు గౌడ్ ,బద్దం నరేష్ గౌడ్, కొంతం వెంకటరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బచ్చు నగేష్, చీరిక అంజిరెడ్డి బోయ ఆనంద్, అబ్బాస్ బేగం, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com